# ఎన్నడొ

- వేమూరి వేంకట రామనాథం

**ముత్యాల సరములు**

మండు టెండల గ్రీష్మతాపము
బండలను కరగించు వాటము
ఉండి యుండి మొయిళ్ళ నిండగు
గుండియల దాగున్. ... ... ... ... ... ... 1

సంభవించిన కుంభ వర్షము
దంభ మొదుగును అంబరమ్మున
శంభు మస్తక మౌళి శరదా
రంభ హాసముతో. ... ... ... ... 2

మేను వంచెడు శతకము ఝుం
ఝూనిలమ్ములు సమసి పోవును
తేనె లూరెడు క్రొత్త చైత్రము
లోని పూవులతో. ... ... 3

ఏటి యాతల కెగ్గు గొల్పుచు
పోటులో మిన్నంటు భంగము
లాటులో దిగి వచ్చు మెల్లగ
నీటి మట్టముకున్. ... ... ... ... 4

కాని వర్తన నీరసించిన
ఱేని పాలన మారు టెన్నడొ
ఈ నిరాశాగ్రస్త జన గతి
లోనవ శ్రీ జ్యోత్స్నగా! ... ... ... ... ... ... 5

అర్థములు :

1. వాటము = వెలుగు.
2. దంభము = తప్పు; ఒదుగును = తొలగును; అంబరము = ఆకాశము; మౌళి = కిరీటము.
3. శీతకము = చలికాలము.
5. గ్రస్త = మ్రింగబడిన; జ్యోత్స్న = వెన్నెలరేయి; గతి = త్రోవ.